# కర్నూలు | నంద్యాల వార్త

5 అక్టోబర్ , 2024 శనివారం పేజీలు 4


## వేతనాల తగ్గింపు గురించి అడిగాం..దాడులకు పాల్పడలేదు..!

**- ఆలూరు అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే విరుపాక్షి**



**దేవనకొండ,అక్టోబరు 4, ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గంలో ఉన్న పవన విద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలు తగ్గించి ఇస్తున్నారని ఆ ప్రాజెక్టు ఏజెన్సీ ప్రతినిధి మంజునాథ్‌ను ప్రశ్నించారు తప్ప నా అనుచరులు ఎలాంటి దాడులకు పాల్పడలేదని గురువారం జరిగిన ఘటనపై పోలీసులు నిజాలను నిగ్గు తేల్చాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కోరారు. శుక్రవారం దేవనకొండ క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని నియోజకవర్గంలో దౌర్జన్యాలకు పాల్పడేది ఎవరు అనేది ప్రజలకు తెలుసు అన్నారు. గుంతకల్ ఎమ్మెల్యేగా ఉన్న గుమ్మనూరు జయరాం ఆలూరు నియోజకవర్గంలో ఆయన వర్గీయుల పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. పవన విద్యుత్ ప్రాజెక్టు సిబ్బందికి ఏజెన్సీ ద్వారా ఒక్కొక్క కార్మికుడిగా రూ.25వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.8వేల నుండి రూ.10వేలలోపు మాత్రమే ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు తప్ప కార్యాలయాలు,సిబ్బందిపై టిడిపికి చెందిన వారే దాడులకు పాల్పడి మా అనుచరులపై అక్రమ కేసులు బనాయించడం తగదన్నారు. పవన విద్యుత్ ప్రాజెక్టులో మా కార్తకర్తలకు కూడా ఉద్యోగాలు కావాలని ప్రాజెక్టు ప్రతినిధి మంజునాథను అడిగింది వాస్తవమేనని మరి ఎలాంటి దౌర్జన్యాలకు మా కార్యకర్తలు పాల్పడలేదన్నారు. పోలీసులు నిజాలను తెలుసుకుని కేసులు నమోదు చేయాలన్నారు. రౌడీలను వెంటబెట్టుకుని తిరిగేది ఎవరో ఆలూరు నియోజకవర్గ ప్రజలకు తెలుసు అన్నారు.

## ఆదోనిలో.. మోస్తారు వర్షం..!

**- మురుగు కాలువలు నిండి ఎక్కి పారిన వరదనీరు**
**- ఇబ్బందుల్లో పాదచారులు, వాహనదారులు**



**ఆదోనిలీగల్, అక్టోబర్04, ప్రభాతవార్త;**

ఆదోని పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం ఓ మోస్తారు వర ం కురిసింది. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దాదాపు గంటపాటు జోరువాన కురిసింది. ఈ వర్షానికి రోడ్లన్నీ వరదనీటితో ప్రవహించాయి. మురుగు కాలువలు నిండిపోయాయి. రోడ్లపై నీరు ప్రవహించాయి. సైకిలిస్టులు, మోటార్ సైకిల్‌దారులు, ఆటోలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రధాన రోడ్డులో మున్సిపల్ మెయిన్ రోడ్డులో వరదనీరు మోకాళ్ల లోతు దాకా ప్రవహించాయి. దీంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడ్డారు. పాత బస్టాండు సర్కిల్‌లో మూడు అడుగులకు పైగా రోడ్డుపై నీరు ప్రవహించాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. రోడ్లు ఇరుకుగా ఉండడం, జనాభా పెరగడంతో వర్షపునీరు వెళ్లేందుకు పట్టణంలో అవకాశం లేకుండాపోవడంతో వర్షపునీరు, మురుగునీరు రోడ్లపై పారుతున్నాయి.



## బ్రహ్మచారిణి అలంకారంలో.. అమ్మవారు

**: మయూర వాహనంపై ఆదిదంపతులు విహారం**



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్04, ప్రభాతవార్త**

దసర మహోత్సవాలలో భాగంగా రెండవ రోజైన శుక్రవారంనాడు ఉదయం అమ్మవారికి ప్రాతకాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్టానాలు, పారాయణలు, సూర్యనమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాల జపానుష్టానములు, చండీపారాయణ, చతుర్వేదపారాయణలు, కుమారి పూజలు జరిపించబడ్డాయి. అనంతరం రుద్రహోమం, రుద్రయాగాంగజపములు, రు ద్ర పారాయణలు జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీహోమం జరిపించబడ్డాయి. రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు జరిగాయి.

**కుమారిపూజ:** దసర మహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారి పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయసు ్న ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం.

**బ్రహ్మచారిణి అలంకారంలో అమ్మవారు:**



ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా సాయంత్రం శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని బ్రహ్మచారిణి స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది. నవదుర్గలలో ద్వితీయ రూపమైన ఈ దేవిని పూజించడం వల్ల విశేష ఫలితాలు కలగగడం తో పాటు సర్వత్రా విజయాలు లభిస్తాయి. బ్రహ్మచారిణి ఉపాసన వలన త్యాగ, వైరాగ్య భావాలు కలుగుతాయని దేవీభాగవంలో చెప్పబడింది. అందుకే ఈ స్వరూపాన్ని సిద్దులు, యతులు ఎక్కువగా ఉపాసిస్తారు. ఈ దేవిని పూజించడం వలన మానసిక ఒత్తిళ్లు తొలగిపోతాయి, ద్విభుజురాలైన ఈ దేవి కుడిచేతిలో జపమాల, ఎడమచేతిలో కమండ లాన్ని ధరించి ఉంటుంది.

**మయూరవాహనంపై ఆదిదంపతులు:**

ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా శుక్రవారంనాడు మయూరవాహనసేవ జరిపించబడింది. ఈ వాహనసేవలో శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా






అలంకరింపజేసి, మయూరవాహనంపై వేంచేపు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి. అనంతరం ఆలయ గంగధర మండపం నుండి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. శ్రీస్వామి అమ్మవార్ల గ్రామోత్సవంలో పలు జానపద కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇందులో భాగంగా నాధస్వరం, కేరళ చండీ మేళం, కొమ్ముకోయ నృత్యం, ధయ్యం, (సంప్రదాయ నృత్యం) విళక్కు (సంప్రదాయ నృత్యం)స్వాగత నృత్యం, (సంప్రదాయనృత్యం), కోలాటం, రాజభటుల వేషాలు, జానపద పగటి వేషాల ప్రదర్శన, అశ్వ ప్రదర్శన, ఢమురుకం, చిడతలు, శంఖం, అమ్మవారి వేషం, తప్పెట చిందు, డోలు విన్యాసం, వీరభద్ర డోలుకుణిత కన్నడ జావద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాదికారి దంతులూరి పెద్దిరాజు దంపతులు, అధికారులు, అర్చకస్వాములు, వేదపం డింతులు, భక్తులు, అయా రకాల కళా బృందాలు, పెద్ద సంఖ్యాలో పాల్గొన్నారు.



## నారాలోకేష్‌కు గోడు.. చెప్పుకున్నారని కక్ష కట్టారు

- గ్రీవెన్స్‌లో కానిస్టేబుల్ భార్య ఫిర్యాదు
- భర్తను కోల్పోయిన మహిళను వేధించారు
- అర్జీలు స్వీకరించిన మంత్రి ఫరూక్, తెదేపా అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి

2లో



**నంద్యాల , 04 అక్టోబర్, ప్రభాతవార్త, ప్రతినిధి:** కానిస్టేబులుగా విధులు నిర్వహిస్తున్న తన భర్తను దారుణంగా చంపారని న్యాయం చేయాలని యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌కు తన గోడును చెప్పుకున్నందుకు కక్ష కట్టారని తనకు న్యాయం చేయాలని ఓ మహిళ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసింది. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండీ.ఫరూక్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమెల్యే జయనాగేశ్వరరెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతపురంకు చెందిన కృష్ణవేణి అనే మహిళ టిడ్ కో గృహం కోసం రూ.50వేలు కట్టానని తనకు ఇళ్లు ఇప్పించాలని వినతిపత్రం అందజేసింది. అల్లూరి జిల్లా ముంచింగిపట్టు మండలం దొరగూడ గ్రామానికి చెందిన గిరిజనులు తమ గ్రామంలో విద్యుత్తు సౌకర్యం, రహదారి కల్పించాలని కోరారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన కటక బీబీ తన భూమిని ఆన్‌లైనులో నమోదు చేయాలని, ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంకు చెందిన పానుగంటి రంగయ్య వెలుగొండ ముంపు బాధితుల్లో తన పేరు లేదని..

## జిల్లా ప్రణాళికలు సిద్దం చేస్తున్నాం




**నంద్యాల, అక్టోబరు 4,ప్రభాతవార్తప్రతినిధి**

స్వరాంధ్ర 2047 ప్రణాళికలో బాగంగా రాబోవు 23సంవత్సరాలల్లో నంద్యాల జిల్లా అన్ని రంగాలల్లో అబివృద్ధిసాదించే దిశగా ప్రణాళిక రచన చేస్తున్నామని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి చెప్పారు. శుక్రవరాము కలెక్టరేట్ సెంటనరీ హాల్లో స్వరాంధ్ర 2047 జిల్లా దార్మనిక పత్ర ప్రణాళికపై అదికారులు ప్రజాప్రతినిదులు స్వచ్చంద సంస్థలు వివిద రంగాల స్టేక్ హోల్డర్ స్లతో జేసి కలెక్టరు సి.విష్ణుచరణ్ డిఆర్ఓ పద్మజ సిపిఓ వేణుగోపాల ఇతర జిల్లా అదికారులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు జిల్లాఓ స్వరాం ద్ర 2047 ప్రణాళికల నిమిత్తం జిల్లా స్థాయి ప్రణాళికల రూపొందిస్తున్న నేపద్యములో ప్రజలు తమ సూచనలు సలమాలు ఇవ్వాలని పిలుపు నిచ్చారు. అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వమించి ప్రజల నుండి అబిప్రయాలు సేకరించి మండల స్థాయి ప్రణాళికలు సిద్దం చేశామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 60వేల మందికిపైగా మానవ అబివృద్ధికి సంబందించి అరోగ్యకర మైన జీవన విదానాం ఉన్నతమైన జీవనప్రహాణాలు కలిగి ఉండడం అనందంగా ఉండడం తదితర అరు పారామీటర్లను అదారము చేసుకుని ప్రపంచలోని 193 దేశాలకు ర్యాంకింగ్ ఇస్తారని ఇందులో బాతర దేశానిక 134వ స్థానము ఉందన్నారు. స్వరాంద్రా 2047 లక్ష్యసాదనతో ప్రపంచంలోనపే మూడు అగ్రగామి దేశాల్లో బారత దేశం ఒకటిగా నిలపాలన్నదే ప్రభుత్వ అకాంక్ష అని అమె అన్నారు. రాష్ట్రంలోనరి నంద్యాల జిల్లాలో అపార వనరులు ఉన్నాయని వాటిని సక్రమంగా సద్వినియోగము చేసుకునెందుకు పకడ్బంది ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. జిల్లాఓ 9.68 లక్షల హెక్టార్ల భూమిలో 33శాతము అడవులు ఉన్నప్పనటికి మరికొంత బాగం గ్రీన్‌రీని పెంచుకోవాలన్నారు. 75వేలహెక్టార్ల శనగ పంటను మాత్రమే వేసి తిమ్మిది నెలల పాటు ఖాళీగా ఉంచుతున ఏన భూములను సాగు లోకి తీసుకురావాలన్నారు. అదిక రసాయనిక ఎరువులు వినియోగించి సారవతంము లేని భూములుగా మార్చారని సేంద్రీయ ఎరువులను వినియోగించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కలెక్టరు సూచి ంచారు. జిల్లాలో 6ప్రముఖ సిమెంటు పరిశ్రమలు ఉన్నాయని దీనితో పాటు పారిశ్రామిక రంగాన్ని మరింత అబివృద్ధి చేస్తే జిల్లా జిడిపి పెరుగుతుంవదన్నారు. పారిశ్రామిక రంగంలో నైపుణ్యాల కొరత ఉందని విద్యార్థి దశ నుండే అసకి ంతగల రంగాల్లో నైపుణ్యత నిచ్చి ఉపాది మార్గాలను చూపాలన్నారు ప్రతి ఇల్లు వీది స్మాల స్కేల్ ఇండస్ట్రీగా తీసుకు రావాలన్నదే ప్రభుత్వ అశయమన్నారు. జిల్లాలో ఎకో టూరిజంను టెంపుల టూరిజంకు అనుసందానము చేసి ప్రకృతితో కలిసి జీవించేలా పర్యాటక రంగాని ంన అబివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందు కోసం యాత్రికలకు అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు చేసి అదాయ మార్గాలను పెంచుకునే ప్రణాళికలు సిద్దం చేసుకోవాల్సి న అవసరము ఉందన్నారు. అయిన సహజంగా లబించే వనరులు అయిన సోలార విండ్ వాటర్ తదితర సమీకృత వనరులతో వృద్ధి చేసుకోవాల్సి న అవసరము ఉందన్నారు. జిల్లాఓ 70శాతము అక్షరాశ్యత మాత్రమే ఉందని అర్థికంగా సామాజికంగా అబివృద్ధి చెందడంతో పాటు ఉన్న వనరులను చక్కగ సద్వినియోగము చేసుకోవాలన్నారు. అలాగే అడపిల్లలకు చిన్న వయస్సులోనే వివాహాలు చేయకుండా డిగ్రీ వరకు చదివించి పోటీ పరీక్షలకు సిద్దంఅయ్యేలా చేయాలన్నారు రాష్ట్రం ముఖ్యమంత్రి సుదీర్ఘ అలోచనలతో స్వరాంధ్ర2047 రూపకల్పనకు అన్ని ప్రణాళికలను స్వీకరిస్తున్నారని కలెక్టరు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ప్రవేటు బాగస్వామ్యంతో అబివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని కలెక్టరు వివరించారు.

## సకాలంలో పెన్షన్ అందించడం హర్షించదగ్గ విషయం : జిల్లా కలెక్టరు

**కర్నూలు విద్య, అక్టోబర్ 4, ప్రభాతవార్తః**

అపదలో ఉన్నవారికి, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి దగ్గరి వెళ్లి సకాలంలో పెన్షన్ అందించడం గ్రేట్ అని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సేవా తత్పరత, మానవతా దృక్పదంతో అవసరంలో ఉన్నవారికి పెన్షన్‌లను పంపిణీ చేసిన 15 మంది పెన్షన్ పంపిణి అధికారులను జిల్లా కలెక్టరు సన్మానించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణిలో మన జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని ఇది అందరి కృషి, సహకారం వల్లే ఇది సాధ్యమయిందన్నారు. మండల స్పెషల్ అఫీసర్లు, ఎంపిడిఓలు, సచివాలయ సిబ్బంది, పెన్షన్ పంపిణి అధికారులు సంబంధిత జిల్లా



అధికారులకు అభినందనలు తెలిపారు. పెన్షన్ పంపిణి ప్రక్రియను ఉదయం 6 గంటలకు ప్రారంభించి మూడు రోజుల్లో దాదాపు అందరికి పెన్షన్ అందించారని కలెక్టరు అభినందనలు తెలిపారు. ఇబ్బందుల్లో ఉండి సొంత గ్రామాలకు రాలేని పరిస్థితుల్లో ఉన్నవారికి, అనారోగ్య కారణాల వల్ల వివిధ ప్రాంతాల్లో వైద్యచికిత స పొందుతున్న వారి దగ్గరకే వెళ్లి సేవా తత్పరత, మానవతా దృక్పదంతో రవాణా ఖర్చులు పెట్టుకొని వారి దగ్గరకు వెళ్లి పెన్షన్ అందించడం చాల గొప్పతనం కలెక్టరు ప్రశంసించారు. మందులు అవసరమైన సమయంలో పేదవారికి మీరు ఈవిధంగా చేసిన సహాయం వారికి ఎంతగానో ఉపకరిస్తుందని కలెక్టరు పేర్కొన్నారు. 20, 30 సంవత ్సరాలు ఉద్యోగ జీవితంలో ఏమి సంపాదించామ అన్నది ముఖ్యం కాదని ఎంతమందికి సహాయం చేశామన్నదే ముఖ ్యమని కలెక్టరు పేర్కొన్నారు. ఇలాగే పేద ప్రజలకు సహాయం చేస్తు ముందుకు వెళ్లాలని కలెక్టరు ఈసందర్బంగా అధికారులకు సూచించారు. అనంతరం 15 మంది పెన్షన్ పంపిణి అధికారులను జిల్లా కలెక్టరు ఘనంగా సన్మానించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే పార్థసారథి

**ఆదోని,అక్టోబరు 4, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను శుక్రవారం ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మర్యాద పూర్వకంగా కలిసి ఆదోని నియోజకవర్గ సమస్యలను వివరించారు. నియోజకవర్గం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఎక్కువ మంది వలసలు పోతున్నారని వారి కోసం సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని, చదువుకునే పిల్లల్ని వలసలకు తీసుకుపోవడం వల్ల విద్యాభ్యాసం ఇరకాటంలో ఉందన్నారు. వీరి కోసం వీరి పిల్లల చదువులు పాడవకుండ నూతన రెసిడెన్షియల్ స్కూల్‌ని ఏర్పాటు చేయాలని అలాగే కస్తూరిబా స్కూల్స్,ఏపి మోడల్ స్కూల్స్, జ్యోతిరావు పూలే, రెసిడెన్షియల్ స్కూల్స్ ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే విన్నవించినట్లు తెలిపారు. అందుకు మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి త్వరలోనే అమలు చేయడానికి కృషి చేస్తామని అలాగే నియోజకవర్గంలో ముఖ్యమైన పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వాల్మీకి కులస్తులని ఎస్‌టి జాబితాలో చేర్చడం, మాదాసి-మాదారి కురువలకు ఎస్‌సి సర్టిఫికేట్‌ల మీద ప్రత్యేకంగా చర్చించి వినతిపత్రం అ ందచేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పై అన్ని విషయాలపై తప్పక తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.



## గాయత్రీదేవి ఆలంకారంలో అమ్మవారు



**కర్నూలు విద్య, అక్టోబర్ 4, ప్రభాతవార్తః**

నగరంలోని గణేష్‌నగర్‌లో శ్రీ విజయ గణపతి దేవాలయం రెండవ రోజు శ్రీ గాయత్రీదేవి అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనమిచా ్చరు. ఉదయం 9 గంటలకు అమ్మవారికి గాయత్రీ నామ అర్చన, అలంకరణ పూజ కుంకుమార్చన మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈసందర్బంగా భక్తులు గాయత్రీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శికున్నారు.

## జి జి హెచ్‌లో మళ్లి మొదలైన రోస్టర్ గొడవ

**- రోస్టర్ మార్పువల్ల కొందరికే మేలు జరుగుతుందన్న ఎంఎన్ఓలు**

**కరూ ్నలు హాస్పిటల్, అక్టోబర్ 4, ప్రభాతవార్తః**

కొన్నిరోజులుగా ఎంఎన్ఓలు , ఎఫ్ఎన్ఓల అధికారుల మధ్య రోస్టర్ వివాదం నెలకొంది. సెప్టెంబర్ నెలలో మొదలైన రోస్టర్ ఇట్లు ఎంఎన్ఓ ఎఫ్ఎంఓలు నిరాకరించడంతో అధికారులు కలిగజేసుకొని నచ్చచెప్పడంతో వారి విధుల్లో వారు హాజరయ్యారు. అయితే తిరిగి 20 రోజులు కాకమునుపే మరోక రోస్టర్ తయారుకావడం వివాదానికి తెరలేపింది. దీనికి సంబంధించిన ఎంఎన్ఓలు రోస్టర్‌లో అధికారులకు అనుగుణంగా వున్నవారికి అఫీసులో ఉన్నాను ఎక్స్ఐ డిపార్టుమెంట్ ల్యాబ్‌లో డ్యూటి వేయడం జరిగింది. దీన్ని వ్యతిరేకిస్తు ఎంఎన్ఓలు ఆ రోస్టర్ వద్దు అంటూ రెండు మూడుసార్లు పై అధికారులను కలువడం జరిగింది. సెప్టెంబర్ నెలలోనే నాలుగుసార్లు రోస్టర్ వేశారంటే ఇది అలోచించాల్సిన విషయం ఎందుకు ఇలా చేస్తున్నారో అధికారులకు గానీ ఎంఎన్ఓలో తెలియడం అసలే ఎంఎన్ఓలు తక్కువ ఉండడం వల్ల ఒక్కొక్కరు 4 వార్డులు, ఐదు వార్డులు చూసుకోవాల్సి ఉండగా కొన్ని రోజుల కిందట నుండి గతంలో శానిటైజర్‌ను క్వాజువాలిటి ఎన్ఎస్‌వార్డులకు వాడుకునే వారు అయితే ఇప్పుడు వారిని మార్చి వార్డు బాయ్స్ స్ట్రాక్షర్ బాయ్స్‌ను వాడుతున్నారు. నలుగురి పనివద్ద ఒకరిని వేస్తున్నారు. గతంలో కూడ రోస్టర్ మూడు నెలలకు ఒకసారి వేసేవారు అయితే ఇప్పుడు ఒకటే నెలలో నాలుగురోస్టర్‌లు మార్చడం ఏవరి వైఫల్యం తెలియక సతమతమవుతున్నారు. దీనిపై మరోక్కసారి ఉన్నతాధికారులు అలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.



## కన్యకాపరమేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన.. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి

**బనగానపల్లె, అక్టోబర్4, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఉదయం అమ్మవారిని ప్రాత:కాలం నందే మేల్కొపి ప్రాత:కాల అర్చన, అభిషేకాధి విశేష పూజలు నిర్వహించామన్నారు. అనంతరం అమ్మవారిని కన్యకాపరమేశ్వరి అలంకారంలో అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే అమ్మవారికి వేదపారాణయం, కుంకుమార్చన, లలిత పారాయణం, మహామంగళహారతి తదితర కార ్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు, వాసవి క్లబ్, వనతి క్లబ్ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గోనెగండ్ల ఎంపీడీవోగా మణి మంజరి

**గోనెగండ్ల అక్టోబరు 4 ప్రభాతవార్త**



గోనెగండ్ల మండల నూతన ఎంపీడీవోగా మణి మంజరి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె మంత్రాలయం నుంచి గోనెగండ్లకు బదిలీ పై వచ్చారు. గోనెగండ్ల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్‌కుమార్ పాణ్యంకు బదిలీ పై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన మణిమంజరి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం



**చాగలమర్రి, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** స్తానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు వృత్తి నైపుణ్యంపై ఎం.ఇ.ఓ. అనురాధ, ప్రధానోపాధ్యాయులు కోటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు స్వయం ఉపాధి పెంపొంధించేందుకు విద్యార్థులకు మీసేవ తైవాన్ సూపర్ మార్కెట్ ఎలక్ట్రికల్‌పలు సంస్థల్లో విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్స్ ఎస్.మాధూరి, వివిధ షాపుల యజమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రిదేవిగా భవానిదేవి



**చాగలమర్రి, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక అలంకారంలో చాగలమర్రిలో శ్రీసావిత్రిదేవిగా, ముత్యాలపాడులో శ్రీభవాని దేవిగా శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఈ పూజా కార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ముడియం నరసింహ్మారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్భంగా ధర్మపత్ని విజయలక్ష్మిలు ఉభయ దాతలుగా వ్యవహారించారు. అనంతరం ఆలయ ఆవరణంలో అమ్మవారికి ప్రత్యేక హోమ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి ముడియం మాధవ, ఉపాధ్యాక్షుడు ముడియం రామక్రిష్ణ, ముడియం గోపాలక్రరిష్ణ, సంయుక్త కార్యదర్శి వెంకటరమేష్, ఉపాధ్యాక్షుడు మంచి కంటి రమేష్‌బాబు, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## గాలిమరల కేంద్రం పై దాడి చేయడం అమానుషం

**– సెక్యూరిటీ సిబ్బందికి కంపెనీ చట్టప్రకారం వేతనాలు చెల్లించాలి**
**– ఆలూరు జనసేన ఇన్‌చార్జ్ తెర్నేకల్ వెంకప్ప**



**ఆలూరు రూరల్, అక్టోబర్4, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గం పరిధిలోని మొలగవెల్లి, జోహాపురం, జిల్లెడబుడకల గ్రామాల్లో విండ్ పవర్ కంపెనీల వైసీపీ నాయకులు దాడిచేయడం అమానుషమని ఆలూరు జనసేన ఇన్‌చార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కంపెనీల పై ఇలా దాడులు చేస్తే భవిష్యత్తులో నియోజకవర్గానికి ఎటువంటి కంపెనీలురావని దీంతో నియోజకవర్గంలోని నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే గాలిమరల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో చాలా మంది కార్మికులు పనిచేస్తున్నారని ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం వారికి పూర్తి వేతనాలు చెల్లించాలన్నారు. నియోజకవర్గంలో ఉపాధి కల్పిస్తున్న కంపెనీలను ప్రోత్సహించాలని అలాగే నాయకులు అక్రమ సంపాదన కోసం వసూళ్లకు పాల్పడకూడదని అది ఎవరు చేసిన తప్పు అన్నారు. కొంత మంది జిత్తులుమారి నక్కలు ఉన్నారని ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలో చేరి పబ్బం గడుపుకుంటున్నరన్నారు. కావునా గమేషన్ రీ న్యూకంపెనీలకు అండగా ఉండాలని త్వరలో ఆలూరులో జరగబోతున్న సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని వెంకప్ప అన్నారు.

## శాంతినికేతన్‌లో ఉచిత ఫుట్‌బాల్ శిక్షణ శిబిరం

**నంద్యాల టెక్కె, 04 అక్టోబర్, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్‌లోని శాంతినికేతన్ పాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం ఉచిత ఫుట్‌బాల్ శిక్షణ శిబిరం ప్రారంభించారు. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్, క్రీడాభారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంను రామకృష్ణా విద్యాసంస్థల అధినేత, క్రీడాభారతి రాయలసీమ జోనల్ అధ్యక్షులు డా.జి.రామకృష్ణారెడ్డి, శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్, క్రీడాభారతి నంద్యాల అధ్యక్షులు సుధాకర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.జి.రామకష్ణారెడ్డి, సుధాకర్‌లు మాట్లాడుతూ 9 నుండి 15 సంవత్సరాలలోపు బాలురు శిబిరంలో పాల్గొనవచ్చని ఉదయం 7 నుండి 9వరకు తిరిగి సాయంత్రం 5నుండి 7గంటల వరకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఫుట్‌బాల్ క్రీడపై ఆసక్తి ఉన్న బాలురు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఫుట్‌బాల్ క్రీడలో మంచి ప్రావీణ్యాన్ని చూపి రాబోయే రోజుల్లో ఫుట్‌బాల్ ఆటను నంద్యాల నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజా, కిరణ్, అఖిల్, క్రీడాభారతి కోశాధికారి రమేష్, కమిటీ సభ్యులు రమణ, గోపి, పీఈటీలు, కోచ్‌లు పాల్గొన్నారు.

## రుద్రవరం మాజీ ఎంపీటీసి మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే ఆర్థర్ సంతాపం



**పాములపాడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** పాములపాడు మండలం రుద్రవరం మాజీ ఎంపీటిసి రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న నందికొట్కూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు తోగూరు ఆర్థర్ శుక్రవారం గ్రామానికి చేరుకొని మాజీ ఎంపీటిసి భౌతికకాయానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రామసుబ్బయ్య మాతృమూర్తి మాజీ ఎంపీటిసి రాములమ్మ మృతి బాధకరమన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒర్సు రామసుబ్బయ్య, మండల నాయకులు ముడియాల రమణారెడ్డి, రామలింగేశ్వర్‌రెడ్డి, సయ్యద్ షేక్షావలి, రాజన్న, తిరుపతయ్య, చంద్రారెడ్డి, మండల నాయకులు చౌడయ్య, విజయసింహారెడ్డి, మల్లిఖార్జునయాదవ్, మాబాషా, రుద్రవరం సర్పంచ్ రామస్వామి, మాజీ ఎంపిటిసి రాములమ్మ మృతిపట్ల సంతాపం తెలిపారు.

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి అలంకారంలో అమ్మవారు

**–గాయత్రిదేవి అలంకారంలో భువనగాయత్రీదేవి అమ్మవారు**

**వెల్దుర్తి, అక్టోబర్4, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని అమ్మవారిశాలలో శుక్రవారం అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు అధ్యక్షతన ఆర్యవైశ్యసంఘం, కార్యవర్గసభ్యులతో కలిసి అమ్మవారి నవరాత్ర మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి అత్తులూరి లక్ష్మీదేవమ్మ కుమారుడు ఎ.సుధాకర్, తిరివీధి వెంకటసుధీంద్ర, కళ్లమడి సుబ్రహ్మణ్యం(ఎస్‌ఎస్‌ఆర్), కళ్లమడి చక్రపాణి కుటుంబసభ్యులు అర్చనసేవాభక్తులుగా ఉండి వై.విశ్వనాథశర్మ అర్చకత్వమున అమ్మవారికి కుంకుమార్చనలు, మహామంగళహారతి జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అర్చనసేవాభక్తులతో పాటు సముద్రాల రవీంద్ర, కుమారులు భక్తులకు విందును ఏర్పాటుచేశారు.

## పప్పుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**– టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి**



**మిడుతూరు, అక్టోబర్04, ప్రభాతవార్త;** రైతులు ప్రభుత్వం సబ్సిడీలో అందించే పప్పుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రమైన మిడుతూరులోని వ్యవసాయ కార్యాలయంలో సబ్సిడీ శనగ విత్తన పంపిణీ క్యాక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, గుండం సర్వోత్తమ్‌రెడ్డి, కాతా విష్ణువర్ధన్‌రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ అశోక్ చేతులమీదుగా రైతులకు శనగ విత్తనాల బ్యాగులను అందించారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు మౌలాలి, మునాఫ్, నారాయణ, గోవిందు, ఇస్మాయిల్, పుల్లయ్య, గోకారి, చాంద్‌బాషా, మబ్బుల్, రైతులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌కు గోడు..చెప్పుకున్నారని కక్ష కట్టారు

(మొదటి పేజీ తరువాయి ) :

తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ భవానీపురంకు చెందిన సలోమి వరద పరిహారం అందించాలని, కాకినాడ రూరల్‌కు చెందిన సూర్యారావుపేట మాజీ సర్పంచ్ మత్స్యకారుల కోసం అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.15లక్షలు ఖర్చు చేశానని తనకు డబ్బులు ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. అలాగే అనేక మంది ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను గ్రీవెన్స్‌లో పెద్దఎత్తున అందజేశారు.

## జొన్నగిరి ఎస్ఐని కలిసిన వైసిపి నాయకులు



**తుగ్గలి, అక్టోబరు 4, ప్రభాతవార్త**

జొన్నగిరి ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ జయశేఖర్‌ను జడ్‌పిటిసి పులికొండ నాయక్, వైసిపి మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్, పకీరప్పలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి పులికొండ నాయక్, మండల అధ్యక్షుడు జిట్టానాగేష్‌లు మాట్లాడుతూ ప్రజలందరికి అందుబాటులో ఉంటూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు పార్టీలకు అతీతంగా న్యాయబద్దంగా పనిచేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి నారాయణ నాయక్, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ కృష్ణ నాయక్, వెంకటేష్ నాయక్‌లతో పాటు పలువురు వున్నారు.

## గాయత్రిదేవి అలంకారంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి



**నందికొట్కూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలలో భాగంగా రెండవ రోజు శనివారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి శ్రీగాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిఉగా నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి గుండా సుప్రజ పాల్గొని అమ్మవారికి విశేష అభిషేకం, పంచామృతాలతో, పంచ ద్రవ్యాలతో పూజలు చేశారు. సాయంత్ర కుంకుమార్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వీరబొమ్మ నాగసత్యనారాయణ, నిర్వాహకులు బచ్చు శ్రీనువాసులు, కల్కి శ్రీనువాసులు, దిండుకుర్తి నాగేశ్వరరావు, సుబ్రమణ్యం, అల్వాల రాంమూర్తి, గ్రంధి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకపోతే చర్యలు- ఎంపిడిఓ

**జూపాడుబంగ్లా, అక్టోబర్ 4, ప్రభాతవార్త**



సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని సచివాలయ ఉద్యోగులను ఎంపిడిఓ గోపికృష్ణ హెచ్చరించారు. శుక్రవారం ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగులు పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. వచ్చామా..వెళ్లామా అన్నట్టుగా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిలో మార్పు రాకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మండల కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులలో మార్పుతీసుకోస్తామన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈఓఅర్డిని కలిసిన ఉపాది సిబ్బంది



**కోవెలకుంట్ల, అక్టోబరు 4, ప్రభాతవార్త :** కోవెలకుంట్లకు నూతనంగా ఈఓఅర్డిగా బాధ్యతలు చేపట్టిన ప్రకాశ్‌నాయుడను ఉపాది సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛము అందించారు. గతంలో ఇక్కడ పని చేసి బదలీపై పత్తికొండకు వెళ్లిన ప్రకాశ్‌నాయుడు తిరిగి ఇక్కడకు సాదారణ బదలీల్లో బాగంగా రావడము జరిగింది. అందులో బాగంగనే శుక్రవారము బాధ్యతలు చేపట్టారు. అలాగే ఈయనకు కోవెలకుంట్ల కార్యనిర్వహాణాదికారిగా విదులు నిర్వహించనున్నారు. అక్కడ డిప్‌టేషన్ మీద పని చేస్తున్న గోపినాద్‌ను అళ్లగడ్డ నియోజక వర్గంనకు బదలీ అయియ్యారు. తర్వలోనే ప్రకాశ్ నాయకడు కోవెలకుంట్ల మేజరు పంచాయితీ బాధ్యతలు కూడా స్వీకరించనున్నారు.

## బాలత్రిపుర సుందరి అలంకారంలో అమ్మవారు



**నందవరం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని టి చామలగూడూర్ గ్రామంలో శ్రీశ్రీ పెద్దమ్మ అవ్వ దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల ఆశ్వయుజ శుక్లపక్షం విదియ తిథి పురష్కరించుకొని రెండవ రోజు పరాశక్తి బాలత్రిపుర సందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుంది. అమ్మవారికి భక్తులు భక్తి శ్రద్దలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయంలో కొలువైన అమ్మవారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రిపుర సుందరిదేవి శ్రీ చక్రంలోని త్రిపురాత్రయంలో మొదటి దేవత, షోడశ విద్యకు అధిష్టాన దేవత. అందుకే ఉపాసకులు త్రిపురసుందరిదేవి అనుగ్రహం కోసం బాలార్చన చేస్తారు. అందుకే శు క్రవారం రెండు నుంచి పదేళ్ళలోపు బాలబాలికలను అమ్మవారి స్వరూపంగా భావించి కుమారి పూజ చేస్తారు. త్రిశతీ పారాయణం గావిస్తారు. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం త్రిపుర సుందరీదేవి అధీనంలో ఉంటాయి. సత్సంతానానిన అనుగ్రహిస్తుంది ఆలయ అర్చకులు వేదాలు చెబుతున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీధర్ స్వామి, పూజారి తిరుమలరెడ్డి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో ఇంటర్ కళాశాలలు తరగతులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలి

**కర్నూలు విద్య, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** దసరా సెలవుల్లో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల క్లాసులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిలాల్ల కమిటీ ఆధ్వర్యంలో ఆర్ఐఓ గురువయ్యాశెట్టికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లాలు మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఏపీ బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ దసరా సెలవులు ప్రకటించింది. అయితే చాల ప్రైవేట్ కళాశాలల అదేశాలను లెక్కచేయకుండా స్పెషల్ క్లాసుల పేరుతో కళాశాలలు నిర్వహిస్తున్నారని దాంతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇంటర్‌బోర్డు అదేశాలు అమలయ్యేలా చూడాలని, అదేశాలను అమలు చేయకుండా తరగతులు నిర్వహిస్తే వాటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి జిల్లా కమిటీ సభ్యుడు అంజి, నగర నాయకులు ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక వాగ్దానం అమలు ఎక్కడ బాబు...

**–సిపిఎం**

**వెలుగోడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** వెలుగోడు మండల రెవిన్యూ కార్యాలయం దగ్గర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉచిత ఇసుక అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ వెలుగోడు మండల నాయకులు మహమ్మద్ రఫీ, సిఐటియు మండల అధ్యక్షులు నాగమోహన్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేం అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత ఇసుక ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా ఉచిత ఇసుక అమలు చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన విధానాన్ని ఈప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఉచిత ఇసుక అమలు కానందున భవన నిర్మాణ కార్మికులు వలసలు వెళ్లిపోయారు. గృహాలు నిరి ్మంచుకునే లబ్దిదారులు అధిక ధరలకు ఇసుక కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలుచేస్తామనిచెప్పి ఇప్పటికి ఒక్క పథకం తప్ప మిగతా పథకాలను గాలికివదిలేశారన్నారు. ఇచ్చిన హామిలను నేరవేర్చి మాట నిలుపుకోవాలన్నారు. లేనిపక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతి ఈప్రభుత్వానికి పడుతుందన్నారు. అనంతరం రెవిన్యూ కార్యాలయ అధికారులకు డిమాండ్లు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటయ్య, రామకృష్ణ, జి బాషా, రహంతుల్లా, యర్రబాబష, కిశోర్, కరిముల్లా, కృష్ణ, నాగమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి

**బనగానపల్లె, అక్టోబర్4, ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల చెరువుపల్లె గ్రామానికి చెందిన వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మోడ నడిపి మద్దిలేటి(58) కడుపునొప్పి మరియు ఆయాసంతో బాధపడుతుండేవాడని డాక్టర్‌కు చూపించిన నయంకాకపోవడంతో వాటిని భరించలేక గురువారం ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారన్నారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం మృతి చెందాడన్నారు. ఈ మేరకు మృతుడి భార్య రామలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలియజేశారు.

## బాద్యతలు చేపట్టిన యంపిడిఓలు





**కోవెలకుంట్ల, అక్టోబరు 4, ప్రభాతవార్త**

బనగానపల్లె నియోజక వర్గంలోని కోవెలకుంట్ల, సంజామల యంపిడిఓలు వరప్రసాదరావు, సాల్మనులు శుక్రవారము బాధ్యతలు చేపట్టారు. కోవెలకుంట్ల, సంజామల మండల పరిషత్ వారు రిపోర్టు చేసుకున్నారు. కోవెలకుంట్ల యంపిడివోగా కడప జిల్లాలోని పోరుమాముళ్లలో పని చేస్తున్న వరప్రసాదరావు సాదారన బదలీలో బాగంగ కోవెలకుంట్లకు రావడము జరిగింది. అలాగే సంజామలకు సాల్మన్ ఇతర జిల్లానుండే రావడము జరిగింది. వీరిద్దరు బాద్యతలు చేపట్టారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ ఉద్దేశ ఒయంతో మమ్ములను ఇక్కడకు పంపిదో ప్రభుత్వం అశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తామని చెప్పారు.

## భార్యను హత్యచేసిన భర్తను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన సీఐ రమేష్ బాబు



**కొలిమిగుండ్ల, అక్టోబర్4, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో 3వ తేది తెల్లవారుజామున బైనేని లక్ష్మి అలియాస్ పార్వతి(38)ని భర్త రాంమోహన్ హత్యచేసి పరారైన విషయం విదితమే. ఈ కేసులో ముద్దాయి అయిన రాంమోహన్‌ను కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు 24 గంటలు గడవక ముందే శుక్రవారం అంకిరెడ్డిపల్లె గ్రామం వద్ద అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ రమేష్‌బాబు విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

## తిమ్మనాయునిపేటలో అమ్మవారికి పూజలు

**కొలిమిగుండ్ల, అక్టోబర్4, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని తిమ్మనాయునిపేట గ్రామంలో వెలసిన శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు గాయత్రిదేవి అలంకారములో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. దేవిశరన్నవరాత్రుల్లో భాగంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దాతలు ప్రసాద్, కృష్ణవేణి దంపతులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**బనగానపల్లె, అక్టోబర్4, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అప్పలాపురం గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన తలారి చిన్నమద్దిలేటి నాయుడు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు దాడి చేసి అతని వద్ద నుండి 15 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతడిని అరెస్ట్‌చేసి కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.


## ప్రజా ఉద్యమాల అగ్రనేత కామ్రేడ్ సీతారాం ఏచూరి

**ఆదోని, అక్టోబరు 4, ప్రభాతవార్త**




ప్రజా ఉద్యమాల అగ్రనేత కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, సీనియర్ నాయకులు ఈరన్న, మహానందరెడ్డి, సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, సిపిఐ పట్టణ, మండల కార్యర్శులు సుదర్శన్, రాజులు అన్నారు. శుక్రవారం కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ పట్టణంలోని స్థానిక రెవెన్యూ భవన్ నందు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి మార్క్సిస్టు సిద్ధాంతంకు ఆకర్షితుడై నాటి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ అన్ని విషయాలలో తన ప్రత్యేకతను చాటుతూ 2015లో సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై తుదిశ్వాస వరకు ఆ పదవిలో ఉన్నారన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకికవాదాన్ని కాపాడుకోవడం కోసం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం జరిగే పోరాటాలకు దిక్సూచిగా సీతారాం ఏచూరి ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో ప్రజా పోరాటాలు ఉదృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, ముక్కన్న, మండల కార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు, ఉచ్చిరప్ప, నాయకులు వీరేష్, వెంకటేశులు, ఖాన్, నాగరాజు, క్రిష్ణమూర్తి, వెంకటేష్, నాగేంద్ర, తిక్కన్న, తిక్కప్ప, క్రిష్ణమూర్తి, నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి ఎంపిడిఓగా విశ్వమోహన్, ఈఓఆర్‌డిగా శ్రీహరి బాధ్యతలు స్వీకరణ



**తుగ్గలి, అక్టోబరు 4, ప్రభాతవార్త :** తుగ్గలి నూతన ఎంపిడిఓగా విశ్వమోహన్, ఈఓఆర్‌డిగా శ్రీహరిలు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న స్వావిత్రి దుర్నిపాడుకు బదిలీ కాగా క్రిష్ణగిరి మండల ఎంపిడిఓగా పనిచేస్తున్న విశ్వమోహన్ బదిలీపై వచ్చారు. కొలిమిగుండ్ల ఈఓఆర్‌డిగా పనిచేస్తున్న శ్రీహరి తుగ్గలి ఈఓఆర్‌డిగా బాధ్యతలు చేపట్టారు. నూతన ఎంపిడిఓకు, ఈఓఆర్‌డికి కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు పుష్పగుచ్చం అందచేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ విశ్వమోహన్, ఈఓఆర్‌డి శ్రీహరిలు మాట్లాడుతూ మండల సమస్యల పరిష్కారానికి అన్నివిధాల కృషి చేస్తానని అందుకు అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## పిడియస్‌యు 50 వసంతాల సభలను జయప్రదం చేయండి

**నందికొట్కూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** పి.డి.యస్.యు. 50 వసంతాల సభలను జయప్రధం చేయాలని పి.డి.యస్.యు.నాయకులు పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా ఉపాధ్యక్షులు యు.నవీన్ కుమార్. కళాశాల ప్రిన్సిపాల్ మురహారి ప్రసాద్ సభల పోస్టర్లను విడుదల చేశారు. పిడియస్‌యు గత ఐదు దశాబ్దాలుగా శాస్త్రీయ విద్య సాధన లక్ష్యంగా విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నదన్నారు. ఈ పోరాటంలో జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్, కోల శంకర్, శ్రీపాద శ్రీహరి చేరాలు సాంబయ్య వంటి విద్యార్థి నాయకులు ప్రాణాలను పణంగా పెట్టారని వారి ఆశయ సాధన కోసం కృషి చేద్దామని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కె.పరమేష్, ఎం.సాయి, కిరణ్‌వాసు హారి, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తమ తల్లిదండ్రులైన బీసీ గుర్రెడ్డి బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం పలు సేవ కార్యక్రమాలు - బీసీ రాజారెడ్డి

- అంధులను అందరు గౌరవించాలి
- కీ.శే.బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం 2009లో అంధుల పింఛన్ పంపిణీకి శ్రీకారం
- గత 15 సంవత్సరాల నుండి తమ సొంత నిధులతో పింఛన్లను పంపిణీ చేస్తున్న బీసీ రాజారెడ్డి
- ఒక్కొక్కరికి రూ.500లు చొప్పున 165 మంది అంధులకు పింఛన్లు పంపిణీ
- ప్రతినెల 1వ తేదిన తమ సొంత నిధులు రూ.82,500లు పంపిణీ




**బనగానపల్లెరూరల్, అక్టోబర్4, ప్రభాతవార్త:** తమ తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పలు సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు. తన తండ్రి కీ.శే.బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం 2009వ సంవత్సరం నుండి తమ సొంత నిధులు వెచ్చించి అంధులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి బీసీ రాజారెడ్డి శ్రీకారం చుట్టడం జరిగింది. గత 15 సంవత్సరాల నుండి ప్రతినెల 1వ తేదిన అంధులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. ఈ మేరకు ఒక్కొక్కరికి రూ.500లు చొప్పున 165 మందికి ప్రతినెల 1వ తేదినే రూ.82,500ల నగదును పంపిణీ చేస్తున్నారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఈ రోజుతో 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్ ఆవరణంలో మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అంధులకు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ , బీసీ బాలతిమ్మారెడ్డిల చిత్రపటాలకు పూలమాలలువేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో తమ పిల్లలు తల్లిదండ్రుల పట్ల అశ్రద్ధ వహిస్తున్నరన్నారు. ప్రతిఒక్కరు వారి తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. తల్లిదండ్రులను విస్మరిస్తే ఎన్ని మంచి పనులు చేసినా వ్యర్థమేనన్నారు. మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని పెంచి పెద్ద చేశారని, వారి ఆశీస్సులతోనే ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నమన్నారు. తన సోదరుడు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి తమ సొంత నిధులు కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లను నెలకొల్పి ప్రజలందరి దాహార్తిని తీరుస్తున్నరన్నారు. అదే విధంగా కరోనా కష్టకాలంలో పేద ప్రజలకు సహాయపడాలనే ఉద్దేశ్యంతోనే రూ.40లక్షలు తమ సొంత నిధులతో నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే మరో సోదరుడు బీసీ రామనాథరెడ్డి మాకు తెలియకుండానే ఎన్నో సేవ కార్యక్రమాలు, ఆరి ్థక సహాయాలు చేస్తుంటారన్నారు. అదే విధంగా మా పెద్దన్న కీ.శే.బీసీ బాలతిమ్మారెడ్డిని ఎన్నటికి మరువలేనన్నారు. నాకు మా పెద్దన్న ఎంతో సాన్నిహిత్యం ఉండేదన్నారు. మా పెద్దన్న చేసే సహాయాలను, మంచిని చూసి అందరు ఆయనను ధర్మరాజుతో పోల్చేవారని బీసీ రాజారెడ్డి గుర్తు చేసుకున్నారు. అలాంటి మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి మనమధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. అలాగే మేం పేదలకు సహాయం చేస్తుంటే మా తల్లి ఎంతో సంతోషపడేవారన్నారు. తల్లిదండ్రుల స్పూర్తితోనే నిరంతరం సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నమన్నారు. అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. పుట్టుకతోనే అంధత్వం ఉన్న అధైర్యపడకుండా ఎంతో ఉన్నత శిఖరాలకు చేరిన బొల్ల శ్రీకాంత్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం సీతాపురంలో జన్మించిన బొల్ల శ్రీకాంత్ అంధత్వాన్ని లెక్కచేయకుండా అంచెలంచెలుగా ఎదిగి వేలాది మందికి ఉపాధి చూపిస్తుండడం ఎంతో గర్వకారణమన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకుసాగాలని బీసీ రాజారెడ్డి అంధులకు సూచించారు. బ్రెయిలీ లిపిలో చదివిన ఎంతో మంది ఐఏఎస్, ఉన్నతస్థాయి కొలువులు సాధించడం జరిగిందన్నారు. కృత్రిమ మేథస్సు ద్వారా సాంకేతికంగా అంధులకు మేలు జరిగే అవకాశం ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అంధత్వమనేది శరీరానికేకాని మనస్సుకు కాదన్నారు. నేటి సమాజంలో అంధులంటే చిన్నచూపు చూడకుండా ప్రతిఒక్కరు వారికి చేయూతనివ్వాలన్నారు. పది మందికి సహాయం చేయాలనే తపన అందరిలో రావాలన్నారు. అనంతరం బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా అంధులకు పింఛన్లను అందజేశారు. ప్రతినెల 1వ తేదిన పింఛన్ అందిస్తున్నందుకు కృతజ్ఞతగా నంద్యాల సెయింట్ లుప్స్ అంధుల పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు బీసీ రాజారెడ్డికి శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం అంధులకు వారి సహాయకులకు బీసీ రాజారెడ్డి అన్నదాన వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో బొబ్బల మహేశ్వరరెడ్డి, బలరామయ్య, బాలతిమ్మారెడ్డి, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, బీసీ కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చిప్పగిరి ఎంపిడిఓగా అల్లాబకాష్ బాధ్యతలు స్వీకరణ



**చిప్పగిరి, అక్టోబరు 4, ప్రభాతవార్త**

చిప్పగిరి ఎంపిడిఓగా అల్లాబకాష్ శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఆలూరు ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా చిప్పగిరికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు తమ యొక్క సేవలను అందిస్తామన్నారు. నూతన ఎంపిడిఓ అల్లాబకాష్‌కు ఇంచార్జ ఓపిఆర్‌డి బాలన్న ఆద్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కలిసి పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఎంపిడిఓ,పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి తాను చిప్పగిరి మండలానికి పరిచయస్తుడునని ప్రతిఒక్క పంచాయతీ కార్యదర్శి గ్రామాల్లో అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులకు అనుగుణంగా గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు నిర్వహించి,మంచినీటి కొళాయిలు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి,దోమల నివారణకు,పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేకమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు,ఇంచార్జ్ ఈఓపిఆర్‌డి బాలన్న,కార్యదర్శులు సురేంద్రనాథ్,సిసీంద్రీ,నరేంద్ర,నరసింహులు, జయరాం,నాయక్,సుధీర్, రామాంజనేయులు,ప్రమీల,టైపిస్ట్ శ్రీదేవి,కంప్యూటర్ ఆపరేటర్ ప్రియా తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ళబావాపురం గిరిజన రైతులకు శిక్షణా కార్యక్రమం

**నందికొట్కూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** అఖిల భారత శెనగ సమన్వయ పథకం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వారు కోళ్ళబావాపురం గిరిజన రైతులకు నందికొట్కూరు ఆత్మ భవన్‌లో శెనగ ప్రదమ శ్రేణి ప్రధర్శనాక్షేత్రాలల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు విజయశేఖర్, మండల వ్యవసాయశాఖ అధికారి పి.షేక్షావలి,శెనగ శాస్త్రవేత్త డా.ఎ.రామకృష్ణరావు మాట్లాడుతు గిరిజన ఉప ప్రణాళిక ప్రాముఖ్యతను వివరిస్తూ శనగ పంటను ఆశించే పురుగుల యాజమాన్య ప్రదర్శనా క్షేత్రల నిర్వహణ గురించి రైతులకు వివరించారు. డా.ఎస్.నీలిమ, డా.బి.హెచ్.చైతన్యలు రైతులకు శవెనగ పంటను ఆశించే తెగుళ్ళ యాజమాన్యంతో విత్తనశుద్ధి మరియు పేడలో వృద్ధిచేసిన ట్రైకోడెర్మా విరిడి వినియోగం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం ప్రదర్శన క్షేత్రాలకు ఎంపిక చేయబడిన రైతులకు నంద్యాల గ్రామ్-857 రకం శెనగ విత్తనం 40 కె.జి.లు, ఒక లీటర్ వేపనూనె, 50 మి.లీ.కోరాజిన్, 500 మి.లీ.హెక్సాకోనజోల్, మరియు ఒక టార్పాలిన్ పట్టా రైతులకు అందజేశారు.



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**క్రిష్ణగిరి, అక్టోబర్4, ప్రభాతవార్త**

మండల స్థాయి అదికారులు క్రిందిస్థాయి అదికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల కార్యలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశం మండల యం.పి.డి.ఓ మెహన్‌కుమార్ అధ్యక్షతన జరిగింది.మండలంలో నెలకొన్న సమస్యలను జరు గుచున్న అభివృద్ధి పనులను జరిగిన పనులను అధికారులు సభ దృష్టికి తీసుకొని వచ్చారు.కొంత మంది సమావేశంనకు లేటుగా హాజరుకావడంతో మండల జెడ్.పి.టి.సి కె.యి సుభా సిణి అధికారులకు మండల సమావేశంనకు సమయపాలన పాటించకపోతే ఇక ప్రజలకు ఏమి అందుబాటులో ఉంటారన్నారు.ఇలా సమయపాలన అదికారులపై చర్యలు తప్పవన్నారు.ఈ విషయంను ఉన్నాతాదికారుల దృష్టికి తీసుకొని వెళతామన్నారు.కార్యలయంనకు సరియైన సమయానికి వచ్చి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించా రు.అందరు సమన్వయంతో పనిచేసి మండల అబివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,విద్యుత్ ఏ.ఇ మద్దిలేటి,వెలుగు ఏ.పి.యమ్ మహేశు ఉపాది ఏ.పి.ఓ నాగసులోచన,పంచాయితి సెక్రటరీలు,ఐ.సి.డి.యస్ సిబ్బంది,యం.పి.టి.సిలు,సర్పంచులు తదితరులు పాల్గోన్నారు.

# అర్చకుల వేతనాల పెంపుపై హర్షం

**కర్నూలు విద్య, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామిని నిలుపుకుంటూ అర్చకులకు ధూప దీప నైవేద్య పథకాన్ని రూ.5 వేల నుండి రూ.10 వేలకు పెంచుతూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు తెలిపారు. ఈ ఉత్తర్వుల వల్ల ఎందరో మధ్యతరగతి మరియు చిన్న చిన్న దేవాలయాలలో చేసే అర్చకులకు ఎంతో చేయూత అందించినట్లుగా అవుతుందని అర్చకుల పక్షపాతిగా ఈకూటమి ప్రభుత్వం ఉండడం ఈసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ కృష్ణ మూర్తి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం కే నాగరాజు, జిల్లా అధ్యక్షులు వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హాలహర్వి ఎంపీడీవోగా వరలక్ష్మి బాధ్యతల స్వీకరణ

**- మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తా ; నూతన ఎంపీడీఓ**



**హాలహర్వి, అక్టోబర్04, ప్రభాతవార్త;** హాలహర్వి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి(ఎంపీడీఓ)గా వరలక్ష్మి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో హాలహర్వి ఎంపీడీఓగా పనిచేస్తున్న చంద్రమౌళేశ్వరగౌడ్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో అనంతపురంజిల్లా నుంచి హాలహర్వి మండల ఎంపీడీఓగా వరలక్ష్మిని నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

# వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి చంద్రబాబు కృషిచేస్తుంటే - మాముళ్ళ కోసం దాడులకు పాల్పడుతున్న వైసీపీ నేతలు



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాలైన కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని అవకాశాలు ఉపయోగిస్తు ముందుకు వెళ్తుంటే వైసీపీ శ్రేణులు మాముళ్ళ కోసం సంబంధిత కాంట్రాక్టర్లపై తమ దౌర్జన్యాలను కొనసాగిస్తు దాడులకు పాల్పడుతున్నారని కర్నూలు టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి ఆరోపించారు. ఆలూరు నియోజకవర్గంలోని వైసీపీ శాసన సభ్యుని అనుచరులు రెన్యూ విండ్ పవర్ గ్రీన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుక సంబంధించి కార్యాలయాలపై దాడులకు పూనుకోవడం తీవ్రంగా ఖండిచారు. జిల్లా టిడిపి కార్యాలయంలో నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అకేపోగు ప్రభాకర్, నాగరాజుయాదవ్, యస్ షేక్షావలి హనుమంతరావు చౌదరిలతో కలిసి ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలూరుకు సమీపంలో ఉన్న సదరు విండ్ కంపెనీ కార్యాలయం అస్పరి మండలం జోహరాపురం గ్రామ సమీపంలోని కార్యాలయం, అదేవిధంగా దేవనకొండ మండల జిల్లేలబుడుగల గ్రామ సమీపంలో కార్యాలయం మొదలగువాటిపై దాడులు చేయడమే కాక మొత్తం ఫర్నిచర్, కంప్యూటర్స్, కార్యాలయ అద్దాలు వంటి వాటిని ధ్వంసం చేశారని సంబంధిత ప్రాజెక్టు వారిని భయాబ్రాంతులకు గురిచేశారని పేర్కొన్నారు. ఈనెల 12 నుండి రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీ విధానం అమలులోకి తేస్తున్నారని నాణ్యమైన మద్యాన్ని సరసమైన ధరలకే ఇవ్వబోతున్నారని నగదు రూపంలో కాకుండా బ్యాంకింగ్ ట్రాన్స్‌యాక్షన్ ద్వారా చెల్లింపులు జరగనున్నాయని పేర్కొన్నారు. త్వరలో పార్టీ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభం కానుందని జిల్లాలో ఈసారి ఎక్కువశాతం సభ్యత్వాలు చేసి రాష్ట్రంలో జిల్లాను మొదటిస్థానంలో నిలిపేందుకు కృషిచేస్తామని తెలిపారు.

# బండిఆత్మకూరు ఎంపీడిఓగా బాధ్యతలు స్వీకరణ



**బండిఆత్మకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు నూతన ఎంపీడిఓగా దస్తగిరి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇంచార్జ్ ఎంపీడిఓగా పనిచేస్తున్న ఏఓ హానిఫ్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. పాణ్యంలో విధులు నిర్వహిస్తున్న దస్తగిరి సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన బండిఆత్మకూరుకు వచ్చినట్లు తెలిపారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషిచేస్తానన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు మనమందరం విధుల్లో అలసత్వం వహించకుండా సమయానికి కార్యాలయాలకు వెళ్లెలా చూసుకోవాలన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నూతన పిఆర్ ఏఈగా వెంకటరాముడు బాధ్యతలు స్వీకరించారు. ఏపీఓ వసుధ, ఈఓఆర్డీ రామకృష్ణవేణి, వరదరాజులు, ఉపాధి హామి సిబ్బంది పంచాయితీకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుద్ధ జపమాల మాస దినోత్సవాన్ని ఆచరించండి

**- నిండు హృదయంతో మేరీమాతను ఆరాధించాలని క్రైస్తవ పెద్దల పిలుపు**

**ఆదోనిలీగల్, అక్టోబర్04, ప్రభాతవార్త;** అక్టోబర్ నెల ప్రారంభం కాగానే యేసుప్రభు తల్లి పరిశుద్ధ మరియు మాత, జపమాల మాతగా గురొ ్తస్తున్నారు. ఏదేమైనా ఏసుప్రభు తల్లిగా ఈ ప్రపంచ మానవాళికి గుర్తుగా ఉన్న పరిశుద్ధ్య జపమాల మాత అనగా మరియమాత అందరికీ ముఖ్యంగా క్రైస్తవ భక్తులకు గుర్తొస్తున్నారు. ఆ తల్లి ఆశీర్వాదంతోనే ప్రపంచ మానవాళి మనుగడ సాధ్యమవుతుందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఏదేమైనా కులమతాలకు అతీతంగా పరిశుద్ధ్య జపమాల మాతను వేలాది మంది భక్తులు కొనియాడుతున్నారు. మరియతల్లి ఆశీర్వాదం నేడు కోట్లాది మంది భక్తులు ఎనలేని ఆశీర్వాదాలు పొందుతున్నారు. అన్ననగ్న సత్యం అందరికీ తెలిసిందే. ఈ అక్టోబర్ మాసమంతా కూడా యేసుప్రభు తల్లి అనగా పరిశుద్ధ జపమాల మాత, మేరీ మాతకు సమర్పణ నెలగాభావిస్తున్నారు. ప్రతిఒక్కరూ కుటుంబ సమేతంగా ప్రతి ఇంట్లో పరిశుద్ధ జపమాల మాత అనగా మేరీమాతను నిండు హృదయంతో, హృదయపూర్వకంగా ప్రార్థించాలని వేడుకున్నారు. ఈ ప్రపంచ మానవాళి మనుగడ కేవలం భగవంతుడి ఆశీర్వాదమే అన్న నగ్న సత్యాన్ని ఈ భూలోకవాసులు గుర్తించాలని పలువురు వక్తలు, శాస్త్రవేత్తలు, ఆధ్యాత్మికవేత్తలు తదితరులు పేర్కొంటున్నారు.

# వరాహి అలంకరణలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి

ఆదోనిలీగల్, అక్టోబర్04, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారంనాడు వాసవీదేవి అమ్మవారు వరాహి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం నుంచి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలను మహిళలు, ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని తెలిపారు.

# మహాలక్ష్మిదేవిగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి

**- శ్రీ మహాలక్ష్మి అమ్మవారు సకల సంపదలకు అధిష్టాత్రి**

**- ఆలయ అర్చకులు వసంతలక్ష్మి**



**గడివేముల, అక్టోబర్04, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారంనాడు వాసవీదేవి అమ్మవారు శ్రీ మహాలక్ష్మిదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు వసంతలక్ష్మి, సత్యనారాయణశర్మలు అశ్వయుజ శుద్ధ విదియ శుక్రవారం చిత్త నక్షత్రములో శ్రీ మహాలక్ష్మి దేవి కుంకుమార్చన, మహాలక్ష్మి అష్టోత్తర శతనామావళి పటించారు. ఈ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి మూలమంత్ర హోమం, మహామంగళహారతి, అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ నవరాత్రుల్లో విశేషమైన రెండో రోజు శ్రీ మహాలక్ష్మి అమ్మవారుగా దర్శనమిచ్చిందని, ఈరోజు అమ్మవారిని ఈ రూపంలో కొలవడం వల్ల సకల సంపదలు లభిస్తాయన్నారు. ధాన్యలక్ష్మి, ధనలక్ష్మి, విద్యాలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్మి, గజలక్ష్మి ఎనిమిది రూపాల్లో ఉనన అష్టలక్ష్ములను కొలిచిన ఫలితం లభిస్తుందని, శుద్ధ సత్వస్వరూపిణి, సర్వసంపదల రూపిణి, సంపదలకు అధిష్టాత్రి, లోభమోహ కటామ రోష మద అహంకటారాదములు లేని నిర్మలమైన క్షమాస్వరూపిణణ అన్నారు. సర్వ సస్యాత్మిక భూతకోటికి జీవనోపాయ రూపిని అని వైకుంఠ వాసియైన నారాయణుని భార్య అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యఓఉడు బి.మంధుసూదనగుప్త, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌కుమార్, ఎన్.మల్లికార్జున, కార్యదర్శి సి.వి.రమణయ్య, కోశాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఉప కార్యదర్శి సురేష్‌కుమార్, సలహాదారులు బుజ్జయ్య, ఈపూరి పద్మనాభయ్య, శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# గడివేముల ఎంపీడీఓగా వాసుదేవగుప్త బాధ్యతల స్వీకరణ



**గడివేముల, అక్టోబర్04, ప్రభాతవార్త;** గడివేముల మండల నూతన ఎంపీడీఓగా ఎన్.వాసుదేవగుప్త శుక్రవారంనాడు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన బండిఆత్మకూరు ఎంపీడీఓగా పనిచేసి ఇటీవల బదిలీల్లో భాగంగా గడివేములకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

# పంటకోత అనంతరం కొయ్యలను కాల్చోద్దు

**-ఏఓ పవన్ కుమార్**



**వెలుగోడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**

వెలుగోడు మండలం గుంతకందాల అబ్దులాపురం గ్రామంలో సాగుచేసిన మొక్కజొన్న, మినుము పంటలను ఏఓ పవన్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ మొక్కజొన్న దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని సాధారణ దిగుబడులు 25 నుంచి 30 క్వింటాలు ఎకరానికి ఉండగా, ఈ ఏడాది ఖరీఫ్ మొక్కజొన్న దిగుబడులు ఎకరానికి 32 నుంచి 35 క్వింటాలు రావచ్చని భావిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే మొక్కజొన్న కోతలు ప్రారంభమయ్యాయి. రైతుల పంటకోత అనంతరం పొలంలో పంట కొయ్యలను కాల్చరాదని అలా కాల్చితే భూమిలోని సూక్ష్మపోషకాలు అంతరించి పోయి భూమి యొక్క సేంద్రియ కర్బనకు తగ్గుతుందని రైతులకు తెలియజేశారు. కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం. భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది. పొలాన్ని కలియదున్నితే పంటలకు మేలు జరుగుతుందని ఏఓ పవన్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్‌కుమార్‌రెడ్డి రైతులు పలువురు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా హిందూస్థాన్ ఉద్యోగ్ వ్యాపార్ మండల కమిటీ



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**

కర్నూలు జిల్లా హిందూస్థాన్ ఉద్యోగ్ వా ్యపార్ మండల్ కమిటీని రాష్ట్ర అధ్యక్షులు ముర్షాద్ పీర్ ఖాద్రీ ప్రకటించారు. కర్నూలు జిల్లా అధ్యక్షులు సయ్యద్ షోయబ్యుద్దీన్ ఖాద్రీ, ప్రధాన కార్యదర్శిగా చంద్రకళా బాయి, జిల్లా ఉపాధ్యక్షులుగా సుంకన్న, షేక్ ఖాజా, కార్యదర్శిగా షేక్ సలీం, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ నస్రుల్లాను నియమించినట్లు తెలిపారు.

# ఇది రైతుల పక్షపాతి ప్రభుత్వం

**:- టిడిపి నాయకులు తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకట్రాముడు**



**తుగ్గలి, అక్టోబరు 4, ప్రభాతవార్త :** రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని అందుకే తమ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని టిడిపి పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,రైతుసంఘం నాయకులు మనోహర్‌చౌదరి,తెలుగు మహిళా మండలి అధ్యక్షుడు ఈరమ్మలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలి,రాతన గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల నందు వ్యవసాయ విస్తీర్ణ అధికారి పవన్ కుమార్ ఆద్వర్యంలో టిడిపి నాయకుల చేతుల మీదుగా రైతులకు శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ రబీలో శనగ విత్తనాలు వేసేందుకు సిద్దమైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచే విత్తనాలు సేకరించి నాణ్యమైన విత్తనాలు సబ్సీడీ ద్వారా అవసరమైన రైతులకు అందించడం జరుగుతుందన్నారు. మండలానికి 650క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరు కావడం జరిగిందన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు రాయితీ సదుపాయాన్ని ఉపయోగించుకుని లబ్ది పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భర్త నాగప్ప,ఎంపిటిసి రాజు,మాజీ ఎంపిపి గురుస్వామి,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు,నీటిపారుదల సంఘం మాజీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి,ఎస్‌టి సెల్ రాష్ట్ర నాయకుడు వెంకటస్వామి,తుగ్గలి మాజీ ఎంపిటిసి వెంకటేష్,కృష్ణయ్య, ఎద్దులదొడ్డి శ్రీనివాసులు,ఎస్‌టి సెల్ జిల్లా నాయకుడు రాము నాయక్,కృష్ణమూర్తిచౌదరి,రాంపురం మల్లయ్య,మద్దిలేటి,మైరాముడు,వ్యవసాయ సిబ్బంది ఏఈఓ సరస్వతి,ఎంపిఈఓ స్రవంతి,లోహిత్, అజారుద్దీన్,వెంకటేష్,నాగరాజుతో పాటు పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల సర్వేయర్‌కు ఘనసన్మానం



**మంత్రాలయం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** మంత్రాలయం మండల సర్వేయర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న వాహిద్‌ను మండలంలోని గ్రామ సర్వేయర్లు శుక్రవారం ఘనంగా సన్మానించారు. వీరికి దుశ్శాలువా,పూలబోకేతో సత్కరించారు. గఐదు సంవత ్సరాలుగా మండలంలోని ఆయా గ్రామాల రైతులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. మండల సర్వేయర్ బదిలీపై ఎక్కడికి వెళ్ళినా భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని గ్రామ సర్వేయర్లు ఆకాక్షించారు. అదేవిధంగా మండలానికి నూతన మండల సర్వేయర్‌గా బాధ్యతలు చేపట్టిన అశోక్‌ను దుశ్శాలువాతో ఘనంగా స్వాగతించారు. గతంలో ఏవిధంగా సహకరించామో మీకుకూడా అదేవిధంగా సహకరిస్తామని గ్రామ సర్వేయర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల సర్వేయర్లు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం అమ్మినా,విక్రయించినా కఠిన చర్యలు

**ఆదోని రూరల్, అక్టోబరు 4, ప్రభాతవార్త**





కర్ణాటక మద్యంను ఎవరైనా అమ్మినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని పెద్దతుంబళం ఎస్ఐ తెలిపారు. రాబడిన సమాచారం మేరకు మద్యాహ్నం 2గంటల సమయంలో పెద్దతుంబళం ఎల్ఎల్‌సి కెనాల్ వద్ద కోసిగి గ్రామానికి చెందిన బోయ వీరేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి 10బాక్సులు(90ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు 960) మరియు ఒక మోటారు సైకిల్‌ను పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# సిఎం,డిప్యూటీ సిఎం ఫోటోలు పక్కకి

**- సిఎం, డిప్యూటీ సిఎం ఫోటోలు సచివాలయంలో పెట్టలేదని కూటమి నాయకులు ఆగ్రహం**

**ఆదోని రూరల్, అక్టోబరు 4, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా నాగలాపురం సచివాలయంలో మాత్రం ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ఫోటోలను పెట్టలేదని ఆ గ్రామ కూటమి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నాగలాపురం గ్రామ సచివాలయంలో సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఫోటోలను సచివాలయ ఉద్యోగులు పక్కన పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా సచివాలయంలో సిఎం,డిప్యూటీ సిఎం ఫోటోలు కనబడటం లేదని గ్రామకూటమి నేతలు సచివాలయ ఉద్యోగులపై మండిపడుతున్నారు. సచివాలయంలో సిఎం,డిప్యూటీ సిఎం ఫోటోలు ఇంకా ఎందుకు పెట్టలేదని పంచాయతీ కార్యదర్శిని కూటమి నేతలు అడుగగా మాకు ఫోటోలు పెట్టడానికి ఎటువంటి జీఓలు రాలేదని సచివాలయ కార్యదర్శి పెద్దయ్య హేళనగా సమాధానం చెప్పడం సరైంది కాదన్నారు. గ్రామ సచివాలయంలో వెంటనే సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఫోటోలను పెట్టాలని కూటమి నేతలు తెలిపారు.

# కృష్ణనదిలో మజార గ్రామం... చుట్టు నీళ్లు పచ్చని అడవి మధ్యలో పల్లెటూరు..

: సొంత గ్రామాన్ని వదిలి వెళ్లలేక నదిలోనే జీవనం
: కృష్ణమ్మ పై ఆధారపడి బ్రతుకుతున్న కష్టజీవుల కథనం
: రెండు తెలుగు రాష్ట్రాల పరిహద్దులో కృష్ణనదిపై నడిపే బోట్లపై జీవనాధారం
: పర్యాటక రంగానికి ఎంతో ప్రసిద్దిగాంచిన కృష్ణతీరం





**ఆత్మకూరు(కొత్తపల్లి), అక్టోబర్04, ప్రభాతవార్త:** ప్రపంచ దేశాలలో అడవుల మద్యలో ఎన్నో దీవులు ఉంటూ ప్రపంచానికి చాటిచెప్పే విదంగా జలపాతాలు, వింతలు, విశేషాలు ఉన్న ఈ రోజులో భారతదేశంలో ఇలాంటి దీవులు ఉన్నాయని ప్రభుత్వాలు ప్రత్యేక పేరులను ప్రకటించాయి. రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులోని కృష్ణనది తీరంలో ఇలాంటి దీవి ఒకటి ఉందని పర్యాటకులకు ఇంత వరకు తెలియదు. చుట్టు నీళ్ల మద్యలో గ్రామంలో అటూ వైపు ఇటూవైపు పచ్చని అడవులు ఉండడంతో చీకటిలోనే జీవనం విద్యుత్, రహదారులు, మౌళిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న కృష్ణతీర మజార గ్రామాలపై పాఠకులకు ప్రత్యేక కథనం.. శ్రీశైలం డ్యామ్ నిర్మించక ముందు ఈ రాష్ట్రానికి వెలుగు ఇచ్చేందుకు దాదాపు 46గ్రామాలు రాయలసీమ ప్రాంతంలోని నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలో కొత్తపల్లి మండలంలోని జానాల గూడెం, సిద్దేశ్వరం, సంగమేశ్వరం, బలపాలతిప్పతో పాటు పలు గ్రామాలు కృష్ణమ్మ నీటి పర్వలకు సర్వం కోల్పోయారు. అయితే కృష్ణతీరం ఒడ్డుపై ఉంట ఇటూ వైపు ఆంధ్ర, అటూ వైపు తెలంగాణ రాష్ట్రం ఉండడంతో రెండు రాష్ట్రాల సరిహద్దులోనే పర్యటకులను కనువిందు చేసే విదంగా నల్లమల అడవిలో ఒక దీవి ఉందనే విషయాని ప్రజల ముంగిటన ఉందని చెప్పవచ్చు. ప్రస్తుతం పల్లెటూరు వాతవరణం అంతరించి పోతున్న నేపథ్యంలో టెకా నలాజి మార్పులతో పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతున్న ఈరోజులో మండలానికి, పట్టణాలకు దూరంగా ఉన్న ఇలాంటి మజార గ్రామాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే దత్తాత గ్రామాలుగా అభివృద్ధి చేయాల్సిన పరిస్థితి ఉంది. అయితే రాష్ట్రానికి వెలుగు నిచ్చేందుకు పొలాలు, ఊర్లు, మొత్తం కోల్పోయారు. నేటికి కృష్ణమ్మ పై ఆధారపడి చేపల వేట బోట్లపై రాకపోకలు ప్రయాణలు కొనసాగించి జీవనం కొనసాగిస్తున్నారు. ఈ మజార గ్రామాలు రాయలసీమ ప్రాంతంలో మరో సారి జానాల దీవిగా దర్శనం ఇవ్వడం పర్యటకులను ఎంతో ఆచార్యానికి గురి చేస్తుంది. ఇలాంటి మజార గ్రామాలను అభివృద్ధి చేసి ప్రాణాలతో కొట్టుమిటాడుతున్న ప్రజలను కాపాడుకునే బాధ్యత అధికారులకు ప్రజాప్రతినిధులపై ఉందని చెప్పవచ్చు. ప్రభుతా వ్యాలు, పాలకులు మారుతున్న కృష్ణనది తీరంలో జీవిస్తున్న వీరి స్థితిగతులు నేటికి మారడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక జానాల గూడెం, సిద్దేశ్వరం, బలపాలతిప్ప పలు గ్రామాలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పిస్తారా లేక వదిలి వేస్తారా అనే విషయాని వేచి చూద్దాం.

# పల్లె ప్రజలకు చేరువలో..

**- పిహెచ్‌సి నందు అందుబాటులో ప్రసూతి సేవలు**
**- డా.వినోద్ కుమార్**



**అవుకు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామం నందు ఉన్న పిహెచ్‌సి సెంటర్‌లో పల్లె ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మండలంలోని అంగన్‌వాడీ మరియు పాఠశాలలకు వెళ్లి పిల్లలకు వైద్యసేవల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రోగులకు అవసరమైన వైద్యపరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా రోగులకు మందులు అందిస్తున్నట్లు ఈవైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఫా మిలీ డాక్టర్ కార్యక్రమం దా వ్రా ప్రతి గ్రామంలో ఆరోగ్యపరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నట్లు తెలిపారు. పిహెచ్‌సి సెంటర్ నందు 14 రకాల టెస్టులు, 70 రకాల మందులు ఉచితంగా ఇస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యాలు బాగుంటాయని మనం తినే ఆహారంతో పాటు నిత్యం వాడుకునే నీటిని సైతం కలుషితం కానీ మంచినీటిని వాడితే రోగాలు రావని వర్షపునీటి వల్ల ఎక్కువ శాతం దోమలు, ఈగలు వృద్ధిచెందే అవకాశం ఉందని వాటిని వృద్ధిచెందకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతిరోజు వేడినీటినే తాగాలని, మంచినీటి ట్యాంకులను ఎప ప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి మరింత కృషిచేస్తామని అదేవిధంగా ఆగష్టు 15కు ఉత్తమ సేవా పురష్కార్ అవార్డును తీసుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఇలాంటి అవార్డులు మరిన్ని తీసుకోవడానికి తనవంతు కృషిచేస్తానని అదేవిధంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషిచేస్తానని ఆయన అన్నారు. ఈసందర భంగా డా.యమున మాట్లాడుతూ పిహెచ్‌సి సెంటర్‌లో గర్భిణి స్త్రీలకు నార మల్ డెలివరీ చేయడానికి కృషిచేస్తున్నామని ఆమె తెలిపారు. ఇప్పటికే చాల మందికి నార్మల్ డెలివరీ చేశామని గర్భిణి స్త్రీలు ఎక్కడికో దూర ప్రదేశాలకు వెళ్లకుండా దగ్గరలో ఉన్న పిహెచ్‌సి సెంటర్‌ను ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు. మండలంలోని కొండమీది గ్రామాలైన కునుకుంట్ల, ఉప్పలపాడు, జూనుంతల, పొన్నంనాయుని పల్లి, పిక్కిళ్ళపల్లి తాండ, మారెమడుగు, మండెనాయక్ తాండ, ఇస్రానాయక్ తాండ గ్రామ ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు.

# రోడ్డు ప్రమాదములో ముగ్గురికి తీవ్రగాయాలు

**: బెలున్ ఓపన్ కాడముడము తప్పిన పెనుప్రమాదము**



**నంద్యాల, అక్టోబరు 4, ప్రభాతవార్తప్రతినిధి**
అళ్లగడ్డ మండలం గూబగుండం వద్ద రోడ్డు ప్రమాదము జరుగడముతో ముగ్గ్గరు తీవ్రగాయాల పాలు కావడము వారిని అసుపత్రికి తరలించారు అయితే బెలున్ ఓపన్ కావడముతో పెనుప్రమాదము తప్పిందని అంటున్నారు. శుక్రవారము ఉదయం అళ్లగడ్డ పట్టణం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన అన్నదాత సీడ్స్ హరికృష్ణరెడ్డి తమకుటుంబ సభ్యులతో కలసి నంద్యాల నుండి అళ్లగడ్డకు వస్తుండగా వారు ప్రయానిస్తున్న కారు టైయర్ పేలి నాల్గు పలిటీలు కొట్టింది దీనితో బెలూన్ ఓపన్ కావడముతో పెను ప్రమాదము తప్పి వారు గాయాలతో బయట పడ్డారు గాయ పడిన వారిలో హరికృష్ణరెడ్డి బార్య రామసుబ్బమ్మ నాగలక్ష్మలు ఉన్నారు. వీరిని అళ్లగడ్డ అసుపత్రికి తరలించి చికిత్స జరిపించారు.

# ఎంఎల్‌ఏను కలిసిన నూతన ఎంపిడిఓ



**మంత్రాలయం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** మంత్రాలయం మండల నూతన ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన శోభారాణి ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంఎల్‌ఏ స్వగ్రామమైన రాంపురంలో ఎంఎల్‌ఏను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రభుత్వ అధికారులు మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంఎల్‌ఏ సూచించారు. రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలని అధికారులను కోరారు. వీరివెంట ఏట రాధ తదితరులు ఉన్నారు.

# ప్రధాన రోడ్డులో భారీ గుంత.... పొంచి ఉన్న ప్రమాదం

**- గుంతలో పడి గాయాలపాలవుతున్న పాదాచారులు**
**- పట్టించుకోని అధికారులు**



**ఆదోనిలీగల్, అక్టోబర్04, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ప్రధాన రోడ్డులో ఎక్కడబడితే అక్కడ భారీ గుంతలు తవ్వి అలాగే నెలల తరబడి వదిలేస్తున్నారు. జియో వైర్ల పేరిట, బీఎస ఎన్‌ఎల్ కేబుల్ వైర్ల పేరిట ఇంకా ఎన్నెన్నో రకరకాల కనెక్షన్ల పేరిట ప్రధాన రోడ్ల పక్కన భారీ గుంతలు తవ్వి కనెక్షన్లు ఇచ్చి అలాగే వదిలేస్తున్నారు. ఇది రోజురోజుకు ఆదోనిలో అధికమవుతున్నాయి. ఇప్పటికే జియో కేబుల్ వైర్ల పేరిట భారీ గుంతలు తవ్వడమేగాకుండా ప్రధాన రోడ్లను సైతం కోసి వైర్ల కనెక్షన్లు ఇచ్చి ఆ తర్వాత తూతూ మంత్రంగా తారు వేసి వదిలేసిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. అయినా సంబంధిత అధిఆరులు గానీ, శాఖ వారు కానీ పట్టించుకున్న దాఖలాలు లేనే లేవు. గుంతలు తవ్వి అలాగే వదిలేసిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. ఉదాహరణకు కొత్త బస్టాండుకు ఎదురుగా ప్రభుత్వ మద్యం దుకాణం ముందు భారీ గుంత కేబుల్ వైర్ల పేరిట తవ్వి అలాగే వదిలేసి దాదాపు నెలన్నర గడుస్తుంది. అయినా ఇంతవరకు ఆ గుంతలు పూడ్చిన దాఖలాలు కూడా లేవు. ఎంతోమంది పాదాచారులు ఆ గుంతలో పడి గాయాలపాలైన ఘటనలు కూడా ఉన్నాయి. అంతేగాకుండా ఆటోలు సైతం అదే ప్రాంతంలో పార్కింగ్‌గా ఉన్నాయి. ప్రయాణికులు, పాదచారులు సైతం ప్రమాదవశాత్తు ఈ గుంతలో పడి ప్రమాదాలపాలవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు గానీ మున్సిపాలిటీ అధికారులు గానీ గుంతలు పై నిఘా ఉంచి ఎవరూ ఆ గుంతలు తవ్వారో వారిపై చర్యలు తీసుకుని, వాటిని మూసివేసి ప్రమాదాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లేనిపక్షంలో ఎంతోమంది ప్రమాదాలకు గురై గాయాలు అయ్యే ప్రమాదం కూడా ఉందన్నారు. రోడ్లను సైతం పగలగొట్టడమే గాకుండా కేబుల్ వైర్ల పేరిట భారీ గుంతలు తవ్వి అలాగే వదిలేస్తున్నారు. ఏ పనుల నిమిత్తమైతే గుంతలు తవ్వాల్సిన అవసరం ఉందో పనులు ముగిశాక ఆ గుంతలను పూడ్చి యదావిధగా సరిచేసిన అవసరం తవ్విన వారిపై ఉందని, ఇప్పటికైనా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎం.పి.డి.ఓ.గా భాధ్యతలు



**నందికొట్కూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా డి.సుబ్రమణ్యం శర్మ శుక్రవారం పదవి భాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా గతంలో ఇక్కడ పనిచేస్తున్న శోభారాణి పత్తికొండకు వెళ్ళగా ఆమె స్థానంలో కడప జిల్లా నుండి ఆయన బదిలిపై వచ్చారు. భాధ్యతలు చేపట్టిన ఎం.పి.డి.ఓ.ను సూపరిన్‌డెంట్ ప్రసాద్, పంచాయితీ కార్యదర్శిలు మర్యాద పూర్వకంగా కలిశారు.

# సియం సహాయనిధికి.... పొదుపు సంఘాలు బారీ విరాళం




**నంద్యాల అక్టోబరు 4, ప్రభాతవార్తప్రతినిధి**
జిల్లాలో ఉన్న అన్ని పొదుపు సంఘాలు సియం సహాయ నిదికి బారీ మొత ంతలో రూ 50లక్షల చెక్కును కలెక్టరు జి.రాజకుమారికి అందించారు., ఇటీవల కురిసన బారీ వర్షాలు వరదలువ కారణంగా తీవ్రంగా నష్టపోయిన వరద బాదితులను అదుకునేందుకు జిల్లా పొదపు లక్ష్మి మహిళలు ముందకు వచ్చి బారీ విరాలము అందించడము గర్వించ దగ్గ విషమన్నారు. శుక్రవారము కలెక్టరేట్ సెంటనరీ హాల్లో స్వరాంధ్ర 2047 జిలా దార్మినిక ప ంరత రూపకల్పనలో బాగంగా జిల్లాలోని పొదుపు లోక్ష మహిళలు రూ 50లక్షలు జమ చేసిన మొత ంతలో మొదటి దఫా 20లక్షలు శ్రీశైలం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా వరద బాదితుల సహాయార్థము ముఖ్యమంత్రి సహాయనిదికి అంద జేశారు. జిల్లాలోని అన్ని మండలాలల్లోని తమ వంతు వితరనణగా రూ 50లక్షలు రూపాయలు మొత్తాన్ని జమ చేశారన్నారు. ఇందులో బాగంగనే మిగిలినవ రూ 30లక్షలు సియం సహాయనిదికి అంద జేస్తున్నారని కలెక్టరు తెలిపారు. ప్రకృతి వైపరిత్యాల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాదితులకు జిల్లా తరుపున దాతలు ముందుకు వచ్చి ముఖ్యమంత్రి సహాయనిదికి విరాళాలు అందిస్తున్నారని కలెక్టరు చెప్పారు. ఇప్పటి వరకు దాతలలు విరాళాలు ఇచ్చిన మొత్తాల కంటే పేదలైన పొదపు లక్ష్మి మహిళలు మానవతా దృర్పదములతో తమ వంతు వితరణ బారీగా సేకరించి జిల్లా తరుపనున ముఖ్యమంత్రి సహాయ నిదికి రూ 50లక్షలు అంద చేయడము హర్శనీయమన్నారు.

# టీడీపీ పాలనలోనే అభివృద్ధి సాధ్యం

**-రూ.2 కోట్లు నిధులు విడుదల**



**గోనెగండ్ల అక్టోబరు 4 ప్రభాతవార్త**
టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మేజర్ సర్పంచ్ హైమావతి, మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, తిరుపతయ్యానాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనగండ్లలోని మొట్టివీదిలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల కింద సీసీరోడ్డు, డ్రైనేజి పనులకు గాను రూ.2కోట్లు మంజూరయ్యాయన్నారు. అందులో బాగంగా మండల కేంద్రమైన గోనెగండ్లకు రూ.47లక్షలు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రహంతుల్లా, వలి, బేతాళ బడేసాహెబ్, రామాంజినేయులు, టి.రమేష్‌నాయుడు, భారతం రహంతుల్లా, మాజీ సర్పంచ్ రంగముని, రాంపురం రఫీక్, అడ్వకేట్స్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఫక్రుద్దిన్, డాక్టర్ మిన్నల్లా, చిన్ననేలటూరు నాగన్న, శ్రీధర్‌నాయుడు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తమ హక్కులపై అవగాహన ఉండాలి -జడ్జి



**నందికొట్కూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తమ పిల్లలో మొగ, ఆడ అన్న వ్యత్యాసం లేకుండా ఇద్దరిని సమానంగా చూడాలని నందికొట్కూరు జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య తెలిపారు. శుక్రవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఏ.పి.రాష్ట్ర లీగల్ సర్వీస్ మరియు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి కర్నూలు వారి ఆదేశాల మేరకు సి.డి.పి.ఓ. కోటేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన విదాన్ సే సమాదాన్ మహిళా న్యాయ విజ్ఞాన సదస్సుకు జడ్జి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జడ్జి మాట్లాడుతు మహిళలకు చట్టాలపై అవగాహన వుండాలని, అంతే కాక చదువులో తమ పిల్లలు రాణించేందుకు ఆడపిల్ల మగపిల్ల అనేది చూడకుండా చదివిస్తే వారికి మంచి భవిషత్తు ఉంటుందని, ఏదైన అన్యాయం జరిగితే ప్రశ్నించే స్థాయిలో అవగాహన ఉండాలని జడ్జి సూచించారు. అనంతరం మహిళలకు బ్యాగులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ,ఎ.సి.డి.పి.ఓ. మంగవల్లి, మెప్మా అధికారిణి శాంతకుమారి, న్యాయవాదులు వెంకటరమణ, మద్దయ్య, సోషెల్ వర్కర్ శోభారాణి, డిప్యూటి తహసిల్దార్ సోమేశ్వరి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లకి సేవలో దుర్గామాత



**మిడుతూరు, అక్టోబర్04, ప్రభాతవార్త;** మిడుతూరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా దుర్గామాత బ్రహ్మచారిని గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా అమ్మవారి ఉత్స వమూర్తిని పల్లకిలో దేవాలయం ఆవరణలో ఊరేగింపు నిర్వహించారు. కాగా ప్రతి శుక్రవారం అమ్మవారిని దేవాలయం ఆవరణలో పల్లకిలో ఊరేగించే సాంప్రదాయం ఉంది. , నవరాత్రుల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారిని ఊరేగించే కార్యక్రమం నిర్వహిస్తారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్, దొంతు కృష్ణమూర్తి, సత్యమయ్య, కటకం వెంకటేశ్వర్లు, రోశయ్య, మారం రమణయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలపై చర్యలు చేపట్టండి

**- జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**



**నంద్యాల , 04 అక్టోబర్, ప్రభాతవార్త, ప్రతినిధి:** జిల్లాలో ఉన్న గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్ రాజకుమారిని కోరారు. నంద్యాల పర్యటనకొచ్చిన శంకర్ నాయక్‌ను కలెక్టర్ రాజకుమారిని మర్యాద పూర్వకంగా కలిసి గిరిజనుల సమస్యల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో ఉన్న 48 చెంచుగూడెల్లో మౌలిక వసతులు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఆశ్రమ, గురుకులాల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యాబోధన అందించేందుకు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని, చెంచుల ఆరోగ్య భద్రత కోసం ఏఎన్‌ఎంలను నియమించి ఐటీడీఏ పరిధిలో మూడు అంబులెన్స్‌లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. గిరిజన తండాలో స్మశానవాటిక కొరకు స్థలం కేటాయించాలని, కొన్ని చెంచుగూడెల్లో విద్యుత్తు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన్ భవన్‌కు స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని, ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు లేక గిరిజనులు ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారని, గిరిజనుల సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. శంకర్‌నాయక్‌తో పాటు గిరిజన ప్రజాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్, సహాయ కార్యదర్శి రవినాయక్, సభ్యులు ఉన్నారు.

# బ్రహ్మచారిణి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరిదేవి



**బనగానపల్లెరూరల్, అక్టోబర్4, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు దేవిశరన్నవరాత్రి ఉత్స వాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు దేవిశరన్నవరాత్రి ఉత్స వాల్లో రెండవ రోజైన శుక్రవారం అమ్మవారిని ప్రాత:కాలం నందు మేల్కొపుచేసి అభిషేకం, నిత్యార్చన వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే యాగశాల నందు ఆలయ వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో ఆవాహిత దేవత పూజలు, చండీపారాయణం మరియు విశేష పూజలు నిర్వహించారు. ఈ మేరకు దేవిశరన్నవరాత్రుల ఉత్స వాల్లో భాగంగా అమ్మవారి ఉత్స వమూర్తిని రెండవ రోజు బ్రహ్మచారిణి అలంకరణలో అందంగా అలంకరించారు. శ్రీ చౌడేశ్వరిదేవి బ్రహ్మచారిణి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి మరియు ఆలయ అసిస్టెంట్ కమిషన్ జి.కామేశ్వరమ్మ, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# గడివేముల తహసీల్దార్‌గా సి.వెంకటరమణ



**గడివేముల, అక్టోబర్04, ప్రభాతవార్త;** గడివేముల మండల తహసీల్దర్‌గా వెంకటరమణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఓర్వకల్ నుంచి బదిలీపై గడివేములకు వచ్చినట్లు తెలిపారు. గతంలో గడివేముల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేశానని ఆయన చెప్పారు. మండలంలో పనిచేసిన అనుభవంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని చెప్పారు. ప్రజలు నేరుగా రెవెన్యూపరమైన సమస్యలను తనదృష్టికి తీసుకురావాలని, మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ విద్యాసాగర్‌ను ఓర్వకల్‌కు బదిలీపై చేశారు.

# కోడూరు పెద్దపుల్లయ్య మృతి చాలా బాధాకరం - బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, అక్టోబర్4, ప్రభాతవార్త:** మాజీ సర్పంచ్ కోడూరు పెద్ద పులయ్య(68) మృతి చాలా బాధాకరమని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని సంజామల మండల టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కోడూరు పెద్దపుల్లయ్య ఆకస్మిక మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. పెద్ద పుల్లయ్య గురువారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బీసీ రాజారెడ్డి శుక్రవారం సంజామలకు వెళ్లి పెద్దపుల్లయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. బీసీ రాజారెడ్డి వెంట పెండేకంటి కిరణ్ కుమార్, టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ముగ్గురు దొంగలు అరెస్ట్



**సిబెళగల్, అక్టోబర్4, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని వివిధ మండలాల్లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసినట్లు సిబెళగల్ ఎస్ఐ తిమ్మారెడ్డి శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గూడూరు టౌన్ బీసీ కాలనీకి చెందిన కుక్కల రామాంజనేయులు, సిబెళగల్ మండలం మారందొడ్డి గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులు, కోడుమూరు మండలం పులకుర్తి గ్రామానికి చెందిన బోయ వేణు అలియాస్ వేణుగోపాల్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరు సిబెళగల్ మండలంలోని కంపాడు, రంగాపురం, మారందొడ్డి, తిమ్మందొడ్డి గ్రామాల్లోని ఇళ్లల్లో, కోడుమూరు మండలం పులకుర్తి గ్రామాల్లో ఇళ్లల్లో దొంగతనాలకు జరిగినట్లు ఫిర్యాదులు అందాయన్నారు. ఈ మేరకు కోడుమూరు సీఐ ఎం.తబ్రేజ్, ఎస్ఐ తిమ్మారెడ్డి నేతృత్వంలో సిబ్బంది చాకచక్యంగా దర్యాప్తు చేసి నిందితులను సిబెళగల్ మండలంలోని కోటారి మిట్ట వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి రెండు మోటర్ సైకిళ్లు, సెల్‌ఫోన్, వివిధ కేసులకు సంబంధించి 24గ్రాముల బంగారు వస్తువులు, 270 గ్రాముల వెండి వస్తువులు, రూ.4.75లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే నిందితుల పై గూడూరు టౌన్‌లో కూడా కేసు నమోదైనట్లు తెలిపారు. ఈ మేరకు నిందితులను అరెస్ట్ కర్నూలు కోర్టు నందు హాజరుపరచగా జడ్జి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడులు

**నందికొట్కూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డియస్పీ రామాంజినాయక్ పర్యవేక్షణలో శుక్రవారం టౌన్ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మరియు క్యూఆర్‌టి బృందం పట్టణంలోని నీలిషికారి పేటలో నాటుసారా స్థారాలపై దాడులు నిర్వహించారు. దాదాపు 1500 లీటర్ల నాటుసారా ఊట, సారా తయారి చేయు సామాగ్రిని ధ్వంసం చేశారు. 50 లీటర్ల నాటుసారాను సీజ్ చేసినట్లుగా సి.ఐ.తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

